www.aksharadarbar.com
మంగళవారం 22, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :219 | పేజీలు : 06 | వెల : 05

కేరళకు రేవంత్ రెడ్డి

- రేపు వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా ప్రియాంక నామినేషన్
- హాజరుకానున్న ముఖ్యమంత్రి

04

రోడ్డు ప్రమాదాలు నివారించాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

02

దొరికిండు..

రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డిపై అక్రమాస్తుల కేసు..
భూపాల్‌రెడ్డితోపాటు బంధువుల ఇళ్లల్లో ఏసీబీ సోదాలు
రూ.5 కోట్లకుపై చిలుకు స్థిర, చరాస్తుల గుర్తింపు
రూ.4 కోట్ల 19 లక్షల విలువైన ఆస్తులు బినామీల పేరున ఉన్నట్లు నిర్ధారణ

06

ఏసీబీ వలలో పెబ్బేరు మున్సిపల్ కమిషనర్

రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆదిశేషు

06

టెర్రాసిస్ to ఎన్ఐసీ..

- ధరణి పోర్టల్ కేంద్ర ప్రభుత్వ సంస్థకు అప్పగింత
- మూడేళ్లపాటు నిర్వహణ బాధ్యతలు
- పనితీరు బాగుంటే మరో రెండేళ్లు పొడిగింపు
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం

ధరణి

06



ఒకే ఒక్కడు!

ఏసీకే@రూ.30 వేలు

సీఎంఆర్ పాసింగ్ కోసం ఏజెంట్ల ద్వారా ముందుగానే డీల్

- ముడుపులు అందగానే కలర్ టెస్ట్ వంటివి లేకుండానే రైస్ పాసింగ్
- జిల్లాలో ముగ్గురు టీఏలు ఉన్నా ఒక్కడిదే డామినేషన్.. కలెక్షన్ ఫుల్
- ఇద్దరు టీఏలు కార్యాలయానికి పరిమితం
- ఓపెన్ గా గోదాముల్లోకి చేరుతున్న రీసైక్లింగ్ బియ్యం
- ఉమ్మడి వరంగల్ లోని ఓ కీలకమైన జిల్లాలో ఇదీ పరిస్థితి

పౌర సరఫరాల సంస్థలో కొన్నేళ్ల నుంచి నియామకాలు లేకపోవడం వల్ల వివిధ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే కీలకంగా మారారు. ఇదే అదనుగా వీరిలో కొందరు అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా వసూళ్లకు తెగ పడుతున్నారు. ప్రధానంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ జరుగుతున్న గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న కొందరు టెక్నికల్ అసిస్టెంట్(టీఏ)లు రేట్ ఫిక్స్ చేసి కలెక్షన్ చేస్తున్నారు. ముందుగానే అవగాహన కుదుర్చుకుని డెలివరీ కోసం వచ్చిన సీఎంఆర్ ను కలర్ టెస్ట్ వంటివి చేయకుండానే గోదాముల్లోకి అనుమతిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ లో కీలకమైన ఓ జిల్లాలో పనిచేస్తున్న టీఏ ఒకరు ఒక్కో ఏసీకే (290 క్వింటాళ్ల) పాసింగ్ కు రూ.30 వేల చొప్పున తీసుకుంటున్నట్లు తెలిసింది. ఈ జిల్లాలో సివిల్ సప్లై గోదాముల వద్ద సీఎంఆర్ పరిశీలించేందుకు ముగ్గురు టీఏలు ఉన్నా అతను 'ఒకే ఒక్కడు'గా అన్నీ తానై వ్యవహరిస్తుండటం చర్చనీయాంశమైంది. – అక్షరదర్బార్, నిఘావిభాగం

02

వేటుపడింది

నూతన ఎస్ఐ
దూలం పవన్ కుమార్

- పాలకుర్తి ఎస్సై సాయి ప్రసన్న కుమార్ సీసీఎస్‌కు బదిలీ
- కొత్త ఎస్సైగా దూలం పవన్ కుమార్ నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా
- గిరిజన యువకుడి ఆత్మహత్య నేపథ్యంలో చర్యలు

06

అర్ధరాత్రి ఇసుక దొంగలు!

భుజాలు తడుముకున్నారు..!!

05

- ప్రకంపనలు సృష్టించిన అక్షర దర్బార్ కథనం
- కుట్రకై కయుక్తులు పన్నుతున్న కొందరు స్మగ్లర్లు
- ఇసుక దొంగలపై ఇంటెలిజెన్స్ ఆరా

కాటారం సబ్ డివిజన్ మండలాల్లో పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇసుకాసురులు రెచ్చిపోతున్న తీరుపై అర్ధరాత్రి ఇసుక దొంగలు అనే పేరుతో అక్షర దర్బార్ లో కథనం ఇచ్చిన విషయం విధితమే. క్వారీల్లో జీరో దందా,ఓవర్ లోడ్,మానేరు వాగుని కొల్లగొట్టి ఇసుకను పట్టణాలకు తరలిస్తున్నారని తీరు గురించి అక్షర దర్బార్ రాసుకొచ్చింది. ఈనేపథ్యంలో కథనం వెలువడినప్పటి నుండి మహదేవపూర్ ,కాటారం మండలాలకు చెందిన కొందరు బడాబాబులు గుమ్మడి కాయల దొంగలు ఎవరంటే భుజాలు తడుముకున్న తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారుతున్నది. — అక్షర దర్బార్,కాటారం

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



ఒకే ఒక్కడు!

అక్షరదర్బార్, నిఘావిభాగం :

పౌర సరఫరాల సంస్థలో కొన్నేళ్ల నుంచి నియామకాలు లేకపోవడం వల్ల వివిధ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే కీలకంగా మారారు. ఇదే అదనుగా వీరిలో కొందరు అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా వసూళ్లకు తెగ పడుతున్నారు. ప్రధానంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ జరుగుతున్న గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న కొందరు టెక్నికల్ అసిస్టెంట్(టీఏ)లు రేట్ ఫిక్స్ చేసి కలెక్షన్ చేస్తున్నారు. ముందుగానే అవగాహన కుదుర్చుకుని డెలివరీ కోసం వచ్చిన సీఎంఆర్ ను కలర్ టెస్ట్ వంటివి చేయకుండానే గోదాముల్లోకి అనుమతిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ లో కీలకమైన ఓ జిల్లాలో పనిచేస్తున్న టీఏ ఒకరు ఒక్కో ఏసీకే (290 క్వింటాళ్ల) పాసింగ్ కు రూ.30 వేల చొప్పున తీసుకుంటున్నట్లు తెలిసింది. ఈ జిల్లాలో సివిల్ సప్లై గోదాముల వద్ద సీఎంఆర్ పరిశీలించేందుకు ముగ్గురు టీఏలు ఉన్నా అతను 'ఒకే ఒక్కడు'గా అన్నీ తానై వ్యవహరిస్తుండటం చర్చనీయాంశమైంది.

- ఏజెంట్ల ద్వారా డీల్

సీఎంఆర్ డెలివరీ జరుగుతున్న సివిల్ సప్లై గోదాముల వద్ద పాసింగ్ ఏజెంట్లు ఉంటున్నారు. రైస్ మిల్లర్లు తాము డెలివరీ చేసే సీఎంఆర్ లారీ గోదాము వద్దకు చేరుకోగానే పాసింగ్ ఏజెంట్లకు సమాచారం ఇస్తున్నారు. ఈ పాసింగ్ ఏజెంట్లు ఆయా గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న టీఏతో రైస్ మిల్లర్లు పంపుతున్న సీఎంఆర్ పాసింగు కు సంబంధించి డీల్ చేస్తున్నారు. ఈ క్రమంలో పాసింగ్ కు రీసైకిలింగ్ బియ్యం అయితే ఒక రేటు, ధాన్యాన్ని తాజాగా మిల్లింగ్ చేసి పంపిన బియ్యం అయితే ఒక రేటు లెక్కన డీల్ కుదురుతుంది. ముఖ్యంగా 'కొండ'గా చెప్పుకునే ఈ జిల్లాలో పీడీఎస్ రైస్ రీసైకిలింగ్ చేసి సీఎంఆర్ రూపంలో వచ్చే ఒక్కో ఏసీకేకు రూ.30 వేలు, తాజాగా ధాన్యం మిల్లింగ్ చేసిన బియ్యం అయితే ఒక్కో ఏసీకేకు రూ.10 వేల చొప్పున ఫిక్స్ చేసి ఓ టీఏ పాసింగ్ పేరుతో వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ముందుగానే అవగాహన కుదరటం వల్ల రైస్ మిల్లర్లు పంపుతున్న రీసైక్లింగ్ బియ్యాన్ని కలర్ టెస్ట్, పరిశీలన వంటివి కూడా చేయకుండా టీఏ పాసింగ్ చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఓపెన్ గా పీడీఎస్ రైస్ రీసైక్లింగ్ రూపంలో వందల ఏసీకేలు సీఎంఆర్ కింద సివిల్ సప్లై గోదాముల్లోకి చేరుతుంది. ఫలితంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుండగా సదరు టీఏ కొన్నేళ్ల నుంచి ఇలా రూ.కోట్లు గడించినట్లు తెలిసింది.

ఏసీకే @రూ.30 వేలు

- సీఎంఆర్ పాసింగ్ కోసం ఏజెంట్ల ద్వారా ముందుగానే డీల్
- ముడుపులు అందగానే కలర్ టెస్ట్ వంటివి లేకుండానే రైస్ పాసింగ్
- జిల్లాలో ముగ్గురు టీఏలు ఉన్నా ఒక్కడిదే డామినేషన్.. కలెక్షన్ ఫుల్
- ఇద్దరు టీఏలు కార్యాలయానికి పరిమితం
- ఓపెన్ గా గోదాముల్లోకి చేరుతున్న రీసైక్లింగ్ బియ్యం
- ఉమ్మడి వరంగల్ లోని ఓ కీలకమైన జిల్లాలో ఇదీ పరిస్థితి

అతడిదే డామినేషన్

ఈ జిల్లాలో సీఎంఆర్ డెలివరీ జరిగే గోదాముల వద్ద విధులు నిర్వహించేందుకు పౌరసరఫరాల సంస్థలో ముగ్గురు టీఏలు పనిచేస్తున్నారు. వీరిలో ఇద్దరు రిటైర్డ్ ఉద్యోగులు కాగా మరొకరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి. ఈ ముగ్గురిలో ఇద్దరు పౌరసరఫరాల సంస్థ జిల్లా కార్యాలయానికి పరిమితం అవుతున్నారు. ప్రస్తుతం ఈ జిల్లాలో నాలుగు గోదాముల వద్ద సివిల్ సప్లై సీఎంఆర్ డెలివరీ జరుగుతుంది. ఈ నాలుగింటిలో మేజర్ వైన మూడు గోదాముల వద్ద అవుట్ సోర్సింగ్ టీఏ విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ గోదాముల్లోకి పెద్ద మొత్తంలో రీసైక్లింగ్ బియ్యం చేరుతున్నట్లు సమాచారం. ఈ గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ టీఏ పాసింగ్ ఏజెంట్ల ద్వారా డీల్ కుదుర్చుకొని ముడుపులు అందగానే రైస్ మిల్లర్లు పంపుతున్న బియ్యాన్ని పరీక్షల వంటివి చేయకుండానే పాసింగ్ చేస్తున్నట్లు తెలిసింది. మిగతా ఇద్దరిలో ఒకరు మాత్రమే ఇంకో గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ జిల్లాలో గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సివిల్ సప్లై గోదాముల్లో సుమారు 340 ఏసీకేల సీఎంఆర్ డెలివరీ కావాల్సి ఉందంటే సదరు టీఏ కలెక్షన్ ఎంత ఉంటుందో అవగాహన కాగలదు. మూడు గోదాముల పాసింగులో మేజర్ పాత్ర పోషిస్తున్న ఈ టీఏ అన్నీ తానై వ్యవహరిస్తూ 'కొండ'లోనే కాకుండా ఉమ్మడి వరంగల్ లో ఇతర జిల్లాల్లోని టీఏలందరూ సీఎంఆర్ పాసింగులో వసూళ్ల విషయంలో ఫిక్స్ డ్ రేటు అమలు చేసేలా నేతృత్వం వహిస్తున్నట్లు తెలిసింది. ఇతను వసూళ్లకు పాల్పడి టెస్టులు లేకుండానే అనుమతించిన రైస్ నాణ్యత లేదని తాజాగా ఓ గోదాములో వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. టీఏల అక్రమ భాగోతంపై మరిన్ని వివరాలు రేపటి సంచికలో..

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ ప్రావీణ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్లు, భవనాలశాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ప్రావీణ్య మాట్లాడుతూ.. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ సురేష్ బాబు, డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు కిషోర్ కుమార్, దేవేందర్ రెడ్డి, తిరుమల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వీసీని కలిసిన ఉద్యోగ సంఘాల జాక్

అక్షరదర్బార్, కేయూ క్యాంపస్: కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డిని విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో వీసీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపకులపతిని కలిసిన వారిలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, రాయికంటి సురేష్ కుమార్, నాగుల శివప్రసాద్, సంగాల రాజమౌళి, డాక్టర్ అకునూరి సుదయ్య, కొడవటిగంటి దయాకర్, సంగాల సుధాకర్, సల్ల చేరాలు, బొచ్చు గోపి, మొహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ..

అక్షరదర్బార్, మహబూబాబాద్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసులు మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, డీఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ దేవేందర్‌తోపాటు పెద్ద ఎత్తున పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక డంపింగ్ చేసిందెవరు?

- ఆ ఇసుక ఏ రీచ్ నుంచి వచ్చింది
- చర్చనీయమైన రోడ్డుపై ఇసుక డంపింగ్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ఓ తాజా మాజీ ప్రజా ప్రతినిధి కొడుకు ఇసుక జీరో దందాకు తెర లేపుతుండటం మండలంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో సైతం ఇతని వ్యవహారం ఇలాగే ఉండగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. దీంతో కొంతకాలం దూరంగా ఉన్న అతను మళ్లీ ఇసుక జీరో దందాకు దిగి తనకు తెలిసిన ఇసుక రీచుల నుంచి కాటారం వద్ద ఉన్న చెక్ పోస్ట్ ను దాటిస్తూ వ్యవహారం నడిపిస్తున్నాడు. తాజాగా లారీలు దొరకగానే రంగంలోకి దిగిన అతను తన లారీలను మహాదేవపూర్ కు తీసుకువచ్చి రెండు లారీల్లోని ఇసుకను రోడ్డు పక్కన అన్ లోడ్ చేయించి తనకేం తెలవదన్నట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.

రోడ్డు పక్కన డంపు చేసిన ఇసుక

పంచనామా చేశారు సరే... ఎంక్వయిరీ చేశారా

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి గుడి వద్ద రోడ్డు పక్కన డంపింగ్ చేసిన జీరో ఇసుకను అధికారులు పంచనామా చేశారు. కానీ ఈ ఇసుకను ఏ ఇసుక రీచ్ నుంచి తీసుకువచ్చారు, లారీలు డంపింగ్ చేసిందెవరనే అంశంపై ఎంక్వయిరీ చేస్తున్నారా అనేది స్థానికంగా చర్చనీయమైంది. నిఘా వర్గాలు ఆ లారీలను కనిపెట్టలేకపోతున్నాయా, లేక కావాలనే పట్టించుకోవటం లేదా అనే చర్చ జరుగుతోంది.

మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవీందర్

అక్షర దర్బార్, నర్సంపేట : మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా పని చేయాలని జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ అన్నారు మంగళవారం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ రవీందర్ మరియు సురేష్ లు మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు.పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు. ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, అధ్యాపక బృందం డాక్టర్ కే సత్యనారాయణ, డాక్టర్ సోమయ్య, డాక్టర్ బి సత్యనారాయణ, డాక్టర్ రాంబాబు లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవీందర్

కాస్పియన్ సీడ్స్ పత్తి క్షేత్ర ప్రదర్శన

అక్షర దర్బార్,రేగొండ: రైతులు అధిక దిగుబడి పొందాలంటే నాణ్యమైన విత్తనాలు మాత్రమే ఎంచుకోవాలని కాస్పియన్ సీడ్స్ ఉమ్మడి వరంగల్ జిల్లా సేల్స్ ఆఫీసర్ రాజేశ్వరరావు అన్నారు.మంగళవారం మండలంలోని రేపాక గ్రామంలో పొనుగోటి తిరుపతి అనే రైతు చేనులో కాస్పియన్ సీడ్స్ 414 BG-11,అనే పత్తి రకాన్ని రైతు క్షేత్రంలో ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో పలు గ్రామాల నుండి 175 మంది రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాస్పియన్ సీడ్స్ ఎంప్లాయిస్ భద్రయ్య,లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా కౌన్సిలర్ పూర్ణ చారి

అక్షర దర్బార్, పరకాల : పరకాలకు చెందిన పూర్వ ఏబీవీపీ కార్యకర్త ఎండీ మజార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మంగళవారం 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి మజార్ కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యావసర వస్తువులను అందించారు. ఆపదలో ఉంటే అండగా నిలుస్తున్న కౌన్సిలర్ పూర్ణచారిని పలువురు పట్టణ వాసులు అభినందించారు. కార్యక్రమంలో షహనా, దిలీప్, మహమ్మద్ షఫీ, ఆలీ, రాజేష్, భూత్ అధ్యక్షుడు కృపేందర్ రెడ్డి, దాసరి రవి, క్యాథమ్ రమేష్, కుర సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేస్తున్న పూర్ణచారి

జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యం

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) స్టేట్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్

అక్షర దర్బార్, కేసముద్రం : జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముందుండి పోరాడుతుందని,జర్నలిస్టుల సంక్షేమం,ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) స్టేట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో జర్నలిస్టులకు సంక్షేమ, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనలో టీయుడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లు,ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కృషితోనే సాధ్యమైనట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలతగా ఉందని,ఈ మేరకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని,ఆ సమ్మేళనంలో జర్నలిస్టులకు ఇండ్లు,ఇళ్లస్థలాలు కేటాయించడానికి, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

మాట్లాడుతున్న బండి సంపత్

ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని చెప్పారు.సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి ముందుగా మండల, పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం దరఖాస్తులు సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కేసముద్రం మండల నాయకులు,జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు, గంట మహేందర్ రెడ్డి,దూదికట్ల రామాచారి,బండారు మధు,పిన్ని రాము,చలమల్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు మల్లంపల్లి విద్యార్థి

దుగ్గొండి అక్షర దర్బార్: జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు దుగ్గొండి మండలంలోని మల్లంపల్లిలో గల కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థి అంజలి ఎంపికైనట్లు గురుకుల ప్రత్యేక అధికారి మంజుల తెలిపారు మంగళవారం గురుకులం ఆవరణలో జరిగిన సమావేశంలో ఎస్ఓ మంజుల మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి అంజలి ఈనెల మూడు నాలుగు ఐదు తేదీలలో మహబూబ్నగర్ నారాయణపేట జిల్లాలోని దువ్వాడలో జరిగిన అండర్ 17 కుస్తీ పోటీల్లో అంజలి తన ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది దీంతో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం జరిగిన సన్మాన సభలో జాతీయ స్థాయికి ఎంపికైన అంజలి ఎస్ఓ మంజుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు బోధినేతల సిబ్బంది తదితరులు శాలువాతో సత్కరించి సన్మానించారు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తేవాలని ఆమె ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఇసుక లారీలు సీజ్

అక్షర దర్బార్,మహాదేవపూర్: పలిమెల మండలంలోని పంకెన క్వారీ నుంచి ఓవర్ లోడ్ తో వెళ్తున్న నాలుగు ఇసుక లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఎస్సై చెప్పిన వివరాల ప్రకారం మేడిగడ్డ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా పంకెన క్వారీ నుండి వస్తున్న ఇసుక లారీలను ఆపి తనిఖీ నిర్వహించగా నిర్దేశించిన బరువు కంటే ఎక్కువగా ఇసుకను తరలిస్తుండడంతో పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

8 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

ఇద్దరిపై కేసు నమోదు

అక్షర దర్బార్, ఖానాపూర్ : అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఖానాపురం ఎస్ఐ రఘుపతి మంగళవారం తెలిపారు. కానాపురం ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం ఖానాపూర్ నుండి బుధరావుపేటకు పెట్రోలింగ్ నిమిత్తం వెళ్తుండగా మార్గ మధ్యలో వజినపల్లి గ్రామం విజేత ఐటిఐ కాలేజీ వద్ద వడ్డే రాజశేఖర్ కిరణం షాప్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతుండగా వారిని విచారించగా భద్రాది కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అప్కా నాగేశ్వర్ రావు, భద్రాది కొత్తగూడెం జిల్లా కుంట మండలం మారాయి గూడెం గ్రామానికి చెందిన నూప కృష్ణలు చత్తిస్ ఘడ్ రాష్టం నుండి అక్రమంగా ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకుని వారి దగ్గర ఉన్న 8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను ఎస్ఐ రఘుపతి విచారించగా ఇక్కడి నుండి వరంగల్ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ ల లొ గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముట కొరకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఇంత వారిని అదుపులోకి తీసుకోగ వారి వద్ద నుండి 7 కిలోల 760 గ్రాముల సుమారు 1,94,000 విలువ గల ఎండు గంజితో పాటు రెండు సెల్ ఫోన్ లు వారి వద్ద నుండి చేసుకొని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అక్రమంగా ఎండు పంచాయతీ రవాణా చేస్తున్న వ్యక్తులను చాకచక్యంతో పట్టుకున్న ఖానాపూర్ ఎస్ ఐ రఘుపతిని మరియు సిబ్బందిని దుగ్గొండి రూరల్ సీఐ సాయి రమణ అభినందించాడు

జాతీయ స్థాయి యోగా పోటీలకు అభినవ నేతాజీ

అక్షర దర్బార్, వరంగల్ : హిమచల్ ప్రదేశ్ లో జరిగే 49వ జాతీయ స్థాయి యోగా పోటీలకు అడుప అభినవ నేతాజీ ఎంపికైనాడని ఉమ్మడి వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిఈటి బొలిశెట్టి కమలాకర్ తెలిపారు.సెప్టంబర్ నెలలో హైదారాబాద్ లో సరూర్ నగర్ ఇండొార్ స్టేడియంలో తెలంగాణ యోగా అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలు లలో గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగశాయిపేట చెం దిన అడుప అభినవ నేతాజీ 16 –18 ఎళ్ళ విభాగంలో పోటీలలో తృతీయ స్థానం సాదించి జాతీయ స్థాయి యోగా పోటీకి ఎంపిక అయ్యారని అన్నారు. అక్టొబర్ 24 నుండి 27 వరకు హిమచల్ ప్రదేశ్ రాష్ట్రం ఉనా లో యోగా పెడరేషన్ అఫ్ ఇండియా అధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ యోగా పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గోనున్నట్లు కమలాకర్ తెలిపారు.

రహదారిపై ఆందోళన చేస్తున్న పోలీసు కుటుంబాలు

రోడ్డెక్కిన పోలీస్ కుటుంబాలు

- మాముసూర్ 4వ బెటాలియన్ వద్ద భార్యాపిల్లలతో నిరసన
- ఏక్ పోలీస్ విధానం అమలుచేయాలంటూ టీజీఎస్పీ కుటుంబాల ఆందోళన
- సివిల్, ఏఆర్ మాదిరిగా చూడాలని డిమాండ్

అక్షరదర్బార్, వరంగల్ : శాంతి భద్రతల పరిరక్షణలో తలమునకలయ్యే పోలీసు కుటుంబాలు ఆవేదనతో ఆందోళన బాటపడ్డారు. మంగళవారం వరంగల్ సమీపంలోని మాముసూర్ 4వ బెటాలియన్ క్యాంపు వద్ద టీజీఎస్పీలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ల భార్యాపిల్లలు నిరసన చేపట్టడం సంచలనంగా మారింది. ఒక్కసారిగా టీజీఎస్పీ పోలీసు కుటుంబాలు క్యాంప్ వద్దకు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. హుటాహుటిన ఆర్టీవో ఆఫీస్ నుండి క్యాంప్ వరకు భారీ బందోబస్తు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసుశాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి ఎలాంటి విధానం అమల్లో ఉందో టీజీఎస్పీ విభాగంలోనూ ఉద్యోగులకు అదే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ విభాగంలో పనిచేస్తున్న వారికి కుటుంబాలతో అనుబంధంలేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాపిల్లలను పట్టించుకునే పరిస్థితి కూడా లేదని వాపోయారు. సివిల్, ఏఆర్ మాదిరిగా టీజీఎస్పీ పోలీసులను కూడా చూడాలని కోరారు. తరచూ బదిలీలు చేస్తుంటే పిల్లల చదువుపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. అంతేగాక క్యాంప్ మెస్‌లోనూ ఆహారం సరిగా ఉండటంలేదని, నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదని ఆరోపించారు. తమ భర్తలతో క్యాంప్‌లోని ఉన్నతాధికారులు కొందరు అన్ని పనులు చేయించుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్టిక◌ైనా ఉన్నతాధికారులు స్పందించి ఏక్ పోలీసింగ్ విధానం అమలుచేయాలని కోరారు.

ఘనంగా కొమురం భీం జయంతి

గోండు వీరుడికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల నివాళి

అక్షరదర్బార్, హైదరాబాద్ : ఆదివాసీల హక్కుల కోసం నిరంకుశులతో పోరాడిన కొమురం భీమ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గోండు వీరుడు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఆత్మగౌరవ, స్వయం పాలన, ప్రజా పాలన ఉద్యమాలకు నిత్య స్ఫూర్తిగా, గిరిజనుల ఆరాధ్య దైవంగా కొమురం భీమ్ నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. జల్–జంగల్–జమీన్ అని నినదించి ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొమురం భీమ్ గోండు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మంత్రులు, ఎమ్మెల్యేలు అన్నారు.
హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో కొమురం భీమ్ చిత్రపటానికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళులర్పించారు.

ఆదివాసీ వీరుడు: కొండా సురేఖ

అంధకారపు అణచివేత పొరలను చీలుస్తూ ఉదయించిన ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. కొమురం భీమ్ జయంతి సందర్భంగా సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో మంత్రి సురేఖ కొమురం భీమ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు కొమురం భీమ్ గొప్ప స్ఫూర్తినిచ్చాడని మంత్రి సురేఖ కొనియాడారు.

పోరాట యోధుడు: వినయ్ భాస్కర్

జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురం భీమ్ అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొమురం భీమ్ జయంతిని ఘనంగా నిర్వహించ◌ారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొమురం భీమ్ కు సముచిత గౌరవం దక్కిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆయన పేరిట జిల్లా ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

నివాళులర్పిస్తున్న మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు

కేరళకు రేవంత్ రెడ్డి

రేపు వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా ప్రియాంక నామినేషన్

హాజరుకానున్న ముఖ్యమంత్రి

అక్షరదర్బార్, హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి కేరళ వెళ్లనున్నారు. కేరళలోని వయనాడ్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ రేపు నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఈ రోజు రాత్రికి సీఎం కేరళ వెళ్లనున్నారు. కాగా, గత పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ స్థానంతోపాటు వయనాడ్ స్థానంలో పోటీ చేసి రెండు చోట్ల విజయంసాధించారు. రాయ్ బరేలీ నుంచి ఎంపీగా కొనసాగుతూ వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రియాంక గాంధీని బరిలో నిలిపారు. గాంధీ కుటుంబానికి చెందిన ప్రియాంక తొలిసారిగా ఎన్నికల బరిలో నిలవడంతో అధిష్ఠానం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఏడుగురికి శిక్ష

రెండు రోజులు సమాజసేవ చేయాలని కోర్టు తీర్పు

మరో 100 మందికి రూ. 1,42,400 జరిమానా

అక్షరదర్బార్, వరంగల్: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 107 మందిని కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా 100 మందికి రూ. 1,42,400 రూపాయల జరిమానా విధించడంతోపాటు ఏడుగురికి రెండు రోజులు సమాజసేవ చేయాల్సిందిగా న్యాయమూర్తి విద్యాసాగర్ తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. పుట్ట శ్రీను, రేవోజు శ్రీనివాస్, మున్నా అలం, జల్లి యాకూబ్, మట్టుపల్లి శివ, కుమ్మరి శ్రీకాంత్, అన్నారపు కిషన్ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ వరంగల్ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. వరంగల్ ట్రాఫిక్ డివిజన్‌లోని మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని కోర్టు కానిస్టేబుళ్లు రెండో తరగతి కోర్టు న్యాయమూర్తి ఎదుట నిందితులను హాజరుపర్చారు. న్యాయమూర్తి విద్యాసాగర్ సదరు వాహనదారులను రెండు రోజులు సమాజసేవ చేయాల్సిందిగా తీర్పు ఇచ్చారు. తీర్పును అనుసరించి కాజీపేట్ సర్కిల్ మున్సిపల్ కమిషనర్, హన్మకొండ మునిసిపల్ కమిషనర్ ఎదుట హాజరు పర్చారు. కాగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 14 మంది వ్యక్తులకు రూ. 12 వేల జరిమానా విధించారని వరంగల్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.

భుజాలు తడుముకున్నారు..!

- ప్రకంపనలు సృష్టించిన అక్షర దర్బార్ కథనం
- కుట్రకై కుయుక్తులు పన్నుతున్న కొందరు స్మగ్లర్లు
- ఇసుక దొంగలపై ఇంటెలిజెన్స్ ఆరా

ఎంచుకుని ముందుకుసాగుతున్న తీరు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతున్నది. వారంతా అధికారులు, ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకుని ఇసుకాసురుల అవతారమెత్తుతుండగా వారిచ్చే ఆమ్దాన్ కు అధికారులు ఫిదా అవుతున్నారనేది ఓపెన్ టాక్.

మానేరును గుల్ల చేస్తున్నారు..

కాటారం మండలంలోని విలాసాగర్ పరిధిలో గల మానేరు గోదావరిని సమీప గ్రామలకు చెందిన బడాబాబులు గుల్ల చేస్తున్నారు. ప్రకృతి ప్రసాదమైన ఇసుకను యథేచ్ఛగా తోడుకుంటూ తీసుకెళ్తుండగా పట్టించుకోవాల్సిన అధికారులు జీ హుజూర్ అంటున్నారు. ఎలక్షన్ లో తాము పెట్టుబడులు పెట్టామని ఈ బిజినెస్ అంతా మాదేనంటూ అధికారులను బెదిరిస్తూ దొంగ దందాలకు తెరలేపుతున్నారు. నిత్యవసర ఇసుక పేరుతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తూ ఓ డంపును ఏర్పాటుచేసుకుంటున్నారు. ఆ తర్వాత డంపుని లారీల్లో లోడ్ చేసుకుని అర్ధరాత్రి పట్టణాలకు తరలిస్తున్నట్లు గ్రామస్తులే కోడై కూస్తున్నారు. దీన్ని పట్టించుకోవాల్సిన అధికారులు వీరికి రాజకీయ పలుకుబడి ఉందని భయపడుతుండగా దాన్నే అదనుగా మలుచుకుంటున్న సదరు బడాబాబులు అక్రమ దందాను దర్జాగా కొనసాగిస్తున్నారు.

అర్ధరాత్రి ఇసుక దొంగలు!

- దర్జాగా ఇసుక జీరో దందా
- కాటారం సబ్ డివిజన్ లో ఇసుకాసురులు

షీటర్లను ఎస్కార్టా పెట్టుకుని దందాను సదరు స్మగ్లర్లు నడిపిస్తుండగా పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు ఇక్కడంతా మాకు మామూళ్లేనని పరోక్షపు సమాధానాలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

కాటారం సబ్ డివిజన్ లో ఇసుకాసురులు

క్వారీల్లో జీరో దందా

అక్షర దర్బార్ పత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనం

అక్షర దర్బార్,కాటారం : కాటారం సబ్ డివిజన్ మండలాల్లో పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇసుకాసురులు రెచ్చిపోతున్న తీరుపై అర్ధరాత్రి ఇసుక దొంగలు అనే పేరుతో అక్షర దర్బార్లో కథనం ఇచ్చిన విషయం విధితమే. క్వారీల్లో జీరో దందా,ఓవర్ లోడ్,మానేరు వాగుని కొల్లగొట్టి ఇసుకను పట్టాణాలకు తరలిస్తున్నారని తీరు గురించి అక్షర దర్బార్ రాసుకొచ్చింది. ఈనేపథ్యంలో కథనం వెలువడినప్పటి నుండి మహదేవపూర్,కాటారం మండలాలకు చెందిన కొందరు బడాబాబులు గుమ్మడి కాయల దొంగలు ఎవరంటే భుజాలు తడుముకున్న తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారుతున్నది.ఇసుక దొంగలంటే తామేనని మా గురించే కథనం ఇచ్చారంటూ ఒంటి కాలిపై నిలుస్తూ కుట్రలు పన్నుతున్నారు.అందుకు వారికి అండగా ఉండే కొందరు పత్రిక విలేకరులు ఆజ్యం పోస్తుండగా ఎలాగైన అక్షర దర్బార్ పై రివేంజ్ తీసుకోవాల్సిందేనని కుయుక్తులు పన్నుతున్నట్లు సమాచారం.ఇందుకుగానూ ఇసుక స్మగ్లర్లంతా ఏకమవుతుండగా తప్పుని తప్పుగా చూపించే ప్రయత్నం చేస్తున్న పత్రిక రిపోర్టర్ను బెదిరించేందుకు యత్నిస్తున్నట్లు తెలుస్తోంది . ఈ పత్రిక నిజాలు రాస్తున్నదని నిజాలు రాస్తే మన మనుగడకు కష్టమయ్యేలా ఉందని ఎలాగైనా ఇబ్బందులకు గురిచేయాల్సిందేనని దృష్టశక్తులంతా ఒక్కటై పన్నాగం పన్నుతుండగా ప్రజలే మాకు వెన్నుదన్నంటూ అక్షర దర్బార్ ధీమాతో ఉంటుంది.

ఇసుక దొంగలపై ఇంటెలిజెన్స్ ఆరా

కాటారం సబ్ డివిజన్లో ఇసుక దొంగలు రాజ్యమేలుతున్న ఘటనలపై ఇంటెలిజెన్స్ ఆరా తీస్తుంది.ముఖ్యంగా కాటారం,మండలాలకు చెందిన కొందరు బడాబాబులు ఇందులో ఆరితేరగా ఇసుక స్మగ్లింగ్ లో వారికున్న ప్రమేయంపై ఇంటెలిజెన్స్ నిఘా పెట్టింది.ఓ వైపు ఇసుక స్మగ్లింగ్ను ఎట్టిపరిస్థితిల్లోనూ సహించేది లేదని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కట్టడి చేయాలని అధికారులకు ఆదేశాలిస్తుండగా కొందరు అధికారులు నడచుకోవట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాటారం,మహదేవపూర్ మండలాల్లో ఇసుక జీరో దందా,అధిక లోడింగ్ తో తరుచూ లారీలు పట్టుబడుతుండగా పోలీస్ శాఖ సైతం ఇసుక అక్రమ రవాణా పట్ల సీరియస్ గానే వ్యవహరిస్తున్నట్లు సమాచారం. మహదేవపూర్ మండలంలో కొందరు వ్యక్తులు దర్జాగా జీరో దందాకు తెరలేపుతుండగా వారిపై పోలీస్ శాఖ ప్రత్యేకంగా నజర్ ఉంచిట్లు తెలుస్తోంది.ఏదేమైనా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టకుండా ఇసుక స్మగ్లర్లను కట్టడి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఉద్యమకారులు ఏకం కావాలి..

తెలంగాణ ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీ మాజీ కో చైర్మన్ అంబటి శ్రీనివాస్

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన ఉద్యమం కారులంత ఏకం కావాలని తెలంగాణ ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీ మాజీ కో చైర్మన్ అంబటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగవారం పరకాల అమరదామంలో దామెర రవిందర్ అధ్యక్షతన తెలంగాణ ఉద్యమ కారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం దాచిన ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చక పోగా ప్రాజెక్టుల రీడ్ డిజైనింగ్ పేరుతో వేల కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడి కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందంటూ ఆరోపించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు షేక్ జావిద్, దామెర రవీందర్, ఎండి తాజుద్దీన్, బొట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంబటి శ్రీనివాస్

ఆర్థిక సాయం అందజేస్తున్న పవన్ నాయక్

పవన్ నాయక్ దాతృత్వం

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్/కేసముద్రం: కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాకు చెందిన గుగులోత్ జయంత్ మంగళవారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు బాదావత్ పవన్ దృష్టికి తీసుకెళ్లారు.పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన బాదావత్ పవన్ బాధిత కుటుంబానికి 5 వేల రుపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు.నిరుపేద కుటుంబాల పట్ల బాదావత్ పవన్ చూపుతున్న దాతృత్వానికి గ్రామస్తులు పవన్ ను ఈ సందర్భంగా అభినందించారు.పవన్ వెంట సేవందర్,శ్రీను,శివుడు,వీరన్న,సురేందర్,కృష్ణ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో రెండేళ్ల బాలుడు మృతి

అక్షర దర్బార్, కేసముద్రం : అనారోగ్యంతో రెండేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాలో మంగళవారం నాడు చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాకి చెందిన గుగులోత్ జయంత్ (2) అనే రెండేళ్ల బాలుడు గత మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఈ క్రమంలో సోమవారం రాత్రి బాలుడు నిద్రలోనే మృతి చెందినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా బాలుడి మృతితో సబ్ స్టేషన్ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

దానా తుఫాన్ ఎఫెక్ట్..

అక్షరదర్బార్, సికింద్రాబాద్: దానా తుఫాన్ ప్రభావంతో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. మొత్తం 41 రైళ్లను రద్దు చేసింది. ఈనెల 23, 24, 25, 27 తేదీల్లో సర్వీసులందించే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ వెల్లడించారు. రద్దుచేసిన రైళ్ల వివరాలను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రద్దయిన రైళ్లలో హౌరా, భువనేశ్వర్, ఖరగ్‌పూర్, పూరీ తదితర చోట్ల నుంచి ఇతర ప్రాంతాలకు సర్వీసులందించే రైళ్లే అధికంగా ఉన్నాయి.

గ్రంథాలయాన్ని పరిశీలించిన డీపీఓ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ఎలా వినియోగించుకోవాలో సూచనలు సలహాలు ఇస్తూ అందులోని పుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారి శ్రీలత, ఎంపీఓ ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు

అక్షర దర్బార్, దుగ్గొండి : రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు ఎంపికైనట్లు ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శమైన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ ఈనెల 20వ తారీఖున జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14 అండర్ 17 సంవత్సరం లో రెజ్లింగ్ పోటీలు హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియంలో నిర్వహించారు. పోటీల్లో శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండి బ్రాంచ్ కి చెందిన ఐదుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. పాఠశాలకు చెందిన చొప్పరి రామ్ చరణ్ 35 కేజీల విభాగంలో,ఆకుల సాయి తేజ 48 కేజీల విభాగంలో, ఎంబడి అజయ్ 62 కేజీల విభాగంలో, ఎంబడి అక్షయ్ 68 కేజీల విభాగంలో ,కొండ్లె రుత్విక్65 కేజీల విభాగంలో, ఎంపికైనట్లు తెలిపారు ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను, కోచ్ ఇటికాల దేవేందర్ ను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ బీక్షపతి ప్రిన్సిపాల్ మణికంఠ కోచ్ ఇటికాల దేవేందర్, పీఈటీలు పాషా విజయ్ సందీప్ చైతన్య చందన పాల్గొన్నారు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

దొరికిండు..

- రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డిపై అక్రమాస్తుల కేసు..
- ఆయనతో పాటు బంధువుల ఇళ్లల్లో ఏసీబీ సోదాలు
- రూ.5 కోట్లకుపై చిలుకు స్థిర, చరాస్తుల గుర్తింపు
- రూ.4 కోట్ల 19 లక్షల విలువైన ఆస్తులు బినామీల పేరున ఉన్నట్లు నిర్ధారణ

అక్షరదర్బార్, హైదరాబాద్ : రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డిపై అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసింది. భూపాల్ రెడ్డి నివాసంలో ఆదాయానికి మించిన ఆస్తుల్ని గుర్తించారు ఏసీబీ అధికారులు. ఈ ఏడాది ఆగస్ట్ నెలలో రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి రూ.8 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే మంగళవారం ఏసీబీ అధికారులు అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆయన బంధువుల ఇళ్లతోపాటు మరో నాలుగు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ.5 కోట్లకు పైచిలుకు స్థిర, చర ఆస్తులను గుర్తించారు. అయితే రూ.4 కోట్ల 19 లక్షల విలువైన ఆస్తులు బినామీల పేరు మీద ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్లో మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేశారు.

వేటు పడింది

- పాలకుర్తి ఎస్సై సాయి ప్రసన్న సీసీఎస్‌కు బదిలీ
- కొత్త ఎస్సైగా దూలం పవన్ కుమార్ నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా
- గిరిజన యువకుడి ఆత్మహత్య నేపథ్యంలో..

అక్షరదర్బార్, పాలకుర్తి : జనగామ జిల్లా పాలకుర్తి ఎస్సైపై బదిలీ వేటు పడింది. గిరిజన యువకుడు పోలీస్ స్టేషన్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని మరణించడంతో ఎస్సై మోడెం సాయి ప్రసన్న కుమార్‌ను వరంగల్ సీసీఎస్‌కు బదిలీ చేశారు. సస్పెండ్ చేయాలంటూ మృతుడి బంధువులు, గిరిజన సంఘాలు డిమాండ్ చేయగా బదిలీ వేటు వేశారు. ఆయన స్థానంలో పాలకుర్తి ఎస్సైగా దూలం పవన్ కుమార్‌ను నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 18న పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన మేకల తండాకు చెందిన శ్రీను వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ 19న ఉదయం మరణించిన సంగతి తెలిసిందే. దీంతో మృతుడి బంధువులు, తండావాసులు పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. శ్రీను మృతికి కారణమైన వారిని అరెస్టు చేయాలని ఎస్సై, సీఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే సీపీ అంబర్ కిషోర్ ఝా ఎస్సైపై బదిలీ వేటు వేసిన ఘటన కమిషనరేట్ పరిధిలో చర్చనీయాంశమైంది.

ఎంజీఎంలో దొంగలు..

- దవాఖాన భద్రతలో బయటపడ్డ డొల్లతనం
- రెండు బయోమెట్రిక్ యంత్రాలు అపహరణ
- సీసీ ఫుటేజ్ ఆధారంగా నిర్ధారించిన వైద్యాధికారులు
- పోలీసులకు సమాచారం అందించిన ఆర్ఎంఓ
- ఔట్ సోర్సింగ్ సంస్థకు నోటీసులు సిద్ధం చేస్తున్న వైద్యాధికారులు

అక్షరదర్బార్, వరంగల్ : ఎంజీఎంలో దొంగలు పడ్డారు. దవాఖాన భద్రతలో డొల్లతనం మరోమారు బట్టబయలైంది. హాస్పిటల్‌లో రెండు బయోమెట్రిక్ యంత్రాలు అపహరణకు గురవడం కలకలంరేపింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా వైద్యాధికారులు చోరీని నిర్ధారించారు. ఈమేరకు ఆర్ఎంఓ పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఈక్రమంలోనే దవాఖానలోని ఔట్ సోర్సింగ్ సంస్థకు వైద్యాధికారులు నోటీసులు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. కాగా ఎంజీఎంలో చోరీ ఘటన ఆస్పత్రి వర్గాల్లో చర్చనీయాంశమైంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు

చిట్యాల మండల కేంద్రంలో

23 కమ్యూనిటీ సీసీ కెమెరాలు ప్రారంభం

మాట్లాడుతున్న డీఎస్పీ సంపత్ రావు

అక్షరదర్బార్, భూపాలపల్లి : సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రించ వచ్చని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు అన్నారు. చిట్యాల మండలం కేంద్రంలో ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 23 సీసీటీవీ కెమెరాలని డీఎస్పీ సంపత్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. నేరస్తుల గుర్తింపునకు, అమాయకుల నిర్దోషిత్వాన్ని నిరూపించుటకు, ఆకతాయిల చర్యలు కట్టడికి ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్పీ కిరణ్ కారే ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా పోలీసులు గ్రామస్తులతో కమ్యూనిటి సీసీటీవీ కెమెరాల కోసం సమావేశాలు ఏర్పాటు చేస్తుండగా చిట్యాల ప్రజలు దాదాపు 2 లక్షలు సమకూర్చుకొని 23 కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఇలాగే మిగతా గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి వారి వారి గ్రామాల్లో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పింగిళి శ్రీపాల్ రెడ్డి ప్రచారం



అక్షరదర్బార్, హన్మకొండ: నల్లగొండ– ఖమ్మం– వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి మంగళవారం హనుమకొండ జిల్లాలో ఓటరు నమోదుతో పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీఆర్‌టీయూ టీఎస్ నేతలతో కలిసి కాకతీయ యూనివర్సిటీలోని గర్ల్స్ ఇంజినీరింగ్ కాలేజ్, ఎస్డీఎల్‌సీఈ, కాకతీయ డిగ్రీ కళాశాల, పింగిళి మహిళా డిగ్రీ కళాశాల, కిట్స్, ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పింగిళి శ్రీపాల్ రెడ్డి అభ్యర్థించారు.

ఏసీబీ వలలో పెబ్బేరు మున్సిపల్ కమిషనర్

రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆదిశేషు

అక్షరదర్బార్, వనపర్తి : పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ అదనపు ఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెబ్బేరుకు చెందిన మున్సిపల్ కాంట్రాక్టర్ ఒకరు తనకు రావాల్సిన బిల్లులు ఇవ్వాలని కమిషనర్‌ను కోరారు. అందుకు కమిషనర్ ఆదిశేషు రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు రూ.20 లంచం తీసుకుంటుండగా కమిషనర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టెర్రాసిస్ టు ఎన్ఐసీ..

- ధరణి పోర్టల్ కేంద్ర ప్రభుత్వ సంస్థకు అప్పగింత
- మూడేళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు
- పనితీరు బాగుంటే మరో రెండేళ్లు పొడిగింపు
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం

అక్షరదర్బార్, హైదరాబాద్: రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీ (నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్)కి అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు టెర్రాసిస్ ప్రైవేటు సంస్థ నిర్వహిస్తున్న ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్ఐసీకి ప్రభుత్వం అప్పగించింది. మూడేళ్లపాటు ఈ పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగిస్తూ ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎన్ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్ల నిర్వహణ బాధ్యతలను పొడిగించే వెసులుబాటును కూడా కల్పిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను ఎన్ఐసీకి నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది పూర్తి స్థాయిలో బదలాయించనుందని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

ధరణి స్థానంలో భూమాత..

ఇదిలా ఉంటే.. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేయడంతో ఇక పేరు మార్చటమే తరువాయిగా తెలుస్తోంది. ధరణి పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి.. దాదాపు పరిష్కరించినట్లు తెలుస్తోంది. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు అధికారులు చెప్తున్నారు.